


# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం



బుధవారం, 10 జూలై 2024




నిత్యావసరాల ధరలు (కిలోకు రూ.ల్లో)

| నిత్యావసరం | బహిరంగ మార్కెట్ ధర | రైతుబజార్లలో అమ్మే ధర |
|---|---|---|
| కందిపప్పు | 181. 00 | 160. 00 |
| బియ్యం(స్టీమ్డ్) | 55. 85 | 49. 00 |
| బియ్యం | 52. 40 | 48. 00 |

## నిరుపేద కుటుంబాలను ఆదుకునే పార్టీ జనసేన





శతఘ్ని న్యూస్: ఆత్మకూరు, జనసేన పార్టీ ఆత్మకూరు నియోజకవర్గం ఇంచార్జ్ నలిశెట్టి శ్రీధర్, ఎన్నారై చదలవాడ హరీష్ కుమార్ చేతుల మీద జనసేన పార్టీ ఆత్మకూరు నియోజకవర్గ ఉపాధ్యక్షులు & ఆత్మకూరు నియోజకవర్గ చిరంజీవి యువత అధ్యక్షులు దాడి భాను కిరణ్ ఆధ్వర్యంలో చదలవాడ హరీష్ కుమార్, సంగం మండల జనసేన పార్టీ నాయకులు షేక్ నాయబ్ భాష, దువ్వూరు జనసేన పార్టీ నాయకులు తోకల శ్రీధర్ ల సహకారంతో మంగళవారం ఆత్మకూరు నియోజకవర్గం సంగం మండలం దువ్వూరు మరియు మర్రిపాడు ఈ రెండు గ్రామంలోని నాలుగు నిరుపేదల కుటుంబాలు అయినటువంటి నక్కరమణమ్మ– చెంచయ్య, కందికట్టు రాజా – సీనమ్మ, గరికపాటి రమణమ్మ, భీమ తాటి వెంకయ్య – శేషమ్మ ఈ నాలుగు నిరుపేద కుటుంబాలకు నెలకు సరిపడా నిత్యవసర సరుకులను జనసేన పార్టీ తరపున ఈ నాలుగు నిరుపేద కుటుంబాలకు నిత్యవసర సరుకులను సంఘం మండల జనసేన పార్టీ నాయకులు మరియు జనసైనికులు, వీర మహిళలతో కలిసి నెలకు సరిపడ నిత్యవసర ఇవ్వడం జరిగినది. రానున్న రోజుల్లో జనసేన పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘం మండల జనసేన పార్టీ ఉపాధ్యక్షులు చల్లా రవిచంద్ర, సంగం మండల చిరంజీవి యువత అత్తిపాటి కృష్ణమోహన్, జనసేన పార్టీ ఆత్మకూరు నియోజకవర్గ ఉపాధ్యక్షులు శ్రీనివాస్ భరత్, జనసేన ఆత్మకూరు రూరల్ ఇంచార్జ్ పత్తిపాటి ప్రవీణ్, జనసేన ఆత్మకూర్ టౌన్ నాయకులు మాధవ్, జనసేన పార్టీ నియోజకవర్గ సీనియర్ నాయకులు ప్రసాద్, సంఘం మండల జనసేన పార్టీ నాయకులు ఘంటసాల తిరుమలేష్, ఆత్మకూరు రూరల్ పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ అధ్యక్షుడు పవన్, ఆత్మకూర్ రూరల్ జనసేన నాయకులుప్రసాద్, ఆత్మకూరు జనసేన టౌన్ నాయకులు మధు కిరణ్, వంశి, వెంకటేష్, సంఘం మండల జనసేన నాయకులు నెల్లూరు వెంకటేశ్వర్లు, జనసేన పార్టీ సంఘం మండల సోషల్ మీడియా అధ్యక్షుడు అవినాష్, దువ్వూరు జనసేన పార్టీ నాయకులు వినయ్, సంఘం మండల చర్ల వంగల్లు జనసైనికులు మరియు జనసైనికులు నాయకులు, పవన్ కళ్యాణ్ అభిమానులు పాల్గొన్నారు.

SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

బుధవారం, 10 జులై 2024

ADITYA HOSPITALS
Healthcare... Redefined
ఆదిత్య హాస్పిటల్స్
మల్టీ స్పెషాలిటీ క్లినిక్
Dr. SATHEESH KUMAR ADDANKI
MBBS, MD, DNB, FCD
PHYSICIAN & DIABETOLOGIST
Dr. VENEELA PASUPULETI
MBBS, DGO, DNB
GYNAECOLOGIST & OBSTETRICIAN
Our Services
• Specialized Diabetic Care
• Diabetic Foot /wound Care
• Pregnancy / Infertility
• Women Health Problems
• Covid Care / Home Quarantine Package
• Health Checkup / Cancer Screening
• Elderly Care / BP / Thyroid Disorders
• Asthma, Heart, Kidney & Liver Diseases
LAB / ECG / 2D ECHO / Pharmacy Services
Home Blood Sample Collection 720 720 0605
• Covid Home Quarantine Care
• Online Video Consultation
• For Appointments / Emergency
+91 720 720 0604 / 05
TIMINGS:
Mon to Sat : 9am-2pm & 5pm-9pm
Sun: 10am-12pm (Appointments Only)
MIG - 281, Mahaveer Towers, Near Preeti Urology Hospital, Road No.4, KPHB, Hyderabad - 500 072

## ఇసుకపై ఆధారపడ్డ ఎంతోమంది కార్మికుల జీవితాలలో వెలుగు



శతఘ్ని న్యూస్: మంగళగిరి, మేనిఫెస్టోలో ఇచ్చిన మాటకు ఈరోజు ఉచిత ఇసుక విధానాన్ని నారా చంద్రబాబు నాయుడు అమలు చేయటంతో మంగళగిరి హుస్సేన్ కట్ట వద్ద జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు మరియు జనసేన పార్టీ ఎంటిఎంసి అధ్యక్షులు మునగపాటి వెంకట మారుతీరావు మరియు ఎండీఏ కూటమి నాయకులు భవన కార్మికులతో కలిసి సంతోషాన్ని వ్యక్తం చేస్తూ కేకు కట్ చేశారు. అనంతరం ఎండిఏ కూటమి నాయకులు మాట్లాడుతూ ఏపీ ప్రభుత్వం ఉచిత ఇసుక పాలసీ తీసుకురావడం అభినందనీయమని, ఇసుకపై ఆధారపడ్డ ఎంతోమంది కార్మికుల జీవితాలలో మంగళవారం ఎన్డీఏ కూటమి కార్మికుల జీవితంలో వెలుగును నింపిందని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. అధికారాన్ని చేపట్టిన 30 రోజుల్లో ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేయడతో కార్మికుల జీవితాలలో వెలుగు నింపిందని గత ప్రభుత్వ హయాంలో ఇసక అమలుపై అవలంబించిన విధానాల వల్ల కార్మికుల జీవితాలు రోడ్డున పడ్డాయి ఆరోపించారు. గత ప్రభుత్వం ఇసుకపై అవలంబించిన విధానాలతో రాష్ట్రంలోని భావన నిర్మాణ కార్మికుల జీవితాలు రోడ్డున పడ్డాయని మండిపడ్డారు. ఎన్డీఏ కూటమి పరిపాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉంటుంది అనడంలో ఎలాంటి సందేహం లేదని స్పష్టం చేశారు.

## అపరకర్మల సత్రము నిర్మించాలంటూ వినతిపత్రం అందించిన చేనేత కార్మికులు



శతఘ్ని న్యూస్: మంగళగిరి పట్టణములో ఎక్కువగా చేనేత కార్మికులు మరియు కూలి పనులు చేసుకుని జీవించే నిరుపేద కుటుంబాల వారు ఎక్కువగా నివసిస్తుంటారు. వీరిలో చాలా మందికి సొంత నివాస గృహాలు లేక అద్దెకు నివసిస్తుంటారు. ఈ అద్దెకు నివసించే వారి కుటుంబాల్లో ఎవరైనా చనిపోతే వారిని యింటికి తెచ్చుటకు చాలా మంది ఇంటి యజమానులు అంగీకరించరు. ఇటువంటి వారి కోసం ప్రభుత్వం ఆలోచించి మంగళగిరి పట్టణంలో ఒక అపరకర్మల సత్రమును నిర్మించవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. గత విసిపి ప్రభుత్వం ఈ విషయము గూర్చి ఆలోచించలేదు. మేము వారి దృష్టికి ఈ విషయమును తీసుకువెళ్ళినా వారు పట్టించుకోలేదు అని మా యందు దయుంచి ఎండీఏ కూటమి ప్రభుత్వము తరపున ఒక అపరకర్మల సత్రమును నిర్మించి మాకు అండగా ఉండాలని ప్రభుత్వ దృష్టికి మా సమస్యను తీసుకు వెళ్ళమని అభ్యర్థిస్తూ జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ ఇంచార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావుకి వినతి పత్రాన్ని అందించిన చేనేత కార్మికులు. ఈ విషయంపై వెంటనే స్పందించి మంగళగిరి ఎమ్మార్వోతో చిల్లపల్లి శ్రీనివాసరావు సత్రము నిర్మించుటకు స్థలము గురించి మాట్లాడటం జరిగింది. ఈ సమస్య ఎన్నో ఏళ్లుగా ఉందని ఈ సమస్య పరిష్కారం కొరకు మంగళగిరి ఎమ్మెల్యే, మంత్రివర్యులు నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్తానని చేనేత కార్మికులకు హామీ ఇవ్వటం జరిగింది.

## ప్రత్యేక పూజలు నిర్వహించిన జనసేన నాయకులు

శతఘ్ని న్యూస్: మంగళగిరి, జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ మరియు నారా లోకేష్ ఎమ్మెల్యేలుగా విజయం సాధించి మంత్రులుగా అయిన శుభసందర్భగా మంగళగిరి మండలం, ఎర్రబాలెం గ్రామంలో జనసేన పార్టీ వీర మహిళా కోఆర్డినేటర్ పావని గారి ఆధ్వర్యంలో ఎండీఏ కూటమి విజయాన్ని పునస్కరించుకుని శివాలయం మరియు ఆంజనేయ స్వామి, సాయిబాబా ఆలయాల నందు స్వామివార్లకు అభిషేకం, ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి, 101 కొబ్బరికాయలు కొట్టి, పట్టు వస్త్రాలు సమర్పించి, తీర్థ ప్రసాదాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ పూజా కార్యక్రమాలకు జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ ఇంచార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు పాల్గొని స్వామివార్లకు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అనంతరం చిల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ దేవుడి దయ వల్ల ఎండీఏ కూటమి అధికారంలోకి రావడం చాలా సంతోషకరమని, గత వైసిపీ పాలనలో ప్రజలు ఎన్నో ఇబ్బందులకు గురయ్యారు అని చెప్పటం జరిగింది. మంగళగిరి శివాలయంలో ఈ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని, కూటమి ప్రభుత్వం పట్ల రాజధాని రైతులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారని చెప్పటం జరిగింది. రాష్ట్ర ప్రజలు, యువత అందరు సుఖ సంతోషాలతో ఉండాలని కూటమి ప్రభుత్వం ప్రతి ఒక్కరికీ మంచి చేసే విధంగా ఆ దేవుడి ఆశీస్సులు ఉండాలని కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ గుంటూరు జిల్లా నాయకులు, మంగళగిరి నియోజకవర్గ నాయకులు, మండల అధ్యక్షులు, గ్రామ అధ్యక్షులు, వీర మహిళలు, ఎండిఏ కూటమి నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే చిర్రి బాలరాజుని మర్యాదపూర్వకంగా కలిసిన ఎలక్ట్రికల్ సిబ్బంది




శతఘ్ని న్యూస్: పోలవరం, ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ ఏఈ అదిశేషుడు, లైన్ ఇన్స్పెక్టర్ కన్నబాబు, జీలుగుమిల్లి మండల లైన్మెన్ రాము, కామయ్యపాలెం లైన్మెన్ విజయ్, రసన్నగూడెం లైన్మెన్ కృష్ణ పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజుని జీలుగుమిల్లి, బర్రింకాలపాడులో ఎమ్మెల్యే వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు.

## కూటమి గెలుపుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు: ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

శతఘ్ని న్యూస్: తిరుపతిలో కూటమి అభ్యర్థి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు భారీ మెజారిటీతో గెలిచిన సందర్భంగా మంగళవారం 11, 26, 27, 32, 1, 16, 17, 50 వార్ ల క్లస్టర్ ఇన్చార్జిలు, వార్డు అధ్యక్షులు, కూటమి ముఖ్య నేతలు కార్యకర్తలతో ఎమ్మెల్యే సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తిరుపతిలో జనసేన గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సమావేశంలో సంబంధిత క్లస్టర్ ఇన్చార్జిలు, వార్డు అధ్యక్షులు, కూటమి ముఖ్య నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మొక్కు చెల్లించుకున్న ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



శతఘ్ని న్యూస్: పోలవరం, శ్రీశ్రీశ్రీ వారహి అమ్మవారి జాతర జాతర సందర్భంగా పోలవరం నియోజకవర్గ ప్రజలు, తెలుగు ప్రజల యోగక్షేమాలు దృష్ట్యా పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, ఏలూరు జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి గడ్డమనుగు రవి కుమార్ కలిసి కొయ్యలగూడెం. సీతంపేట రాజ రాజేశ్వరి శక్తి పీఠంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. తదనంతరం శ్రీ స్వయంభు: పంచముఖ శ్వేత్కర హేరంభ గణపతి ఆలయం, శ్రీశ్రీశ్రీ చాముండేశ్వరి ఆలయం జంగారెడ్డిగూడెంలో మొక్కును చెల్లించారు.

# శతఘ్ని న్యూస్

SRI TV

జనగళమే మా గళం

బుధవారం, 10 జూలై 2024




## వైసీపీ హయాంలో జరిగిన భూదోపిడిపై విచారణ జరపాలి: పెంటేల బాలాజి



శతఘ్ని న్యూస్: చిలకలూరిపేట, గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన 40 వేల కోట్ల భూదోపిడిపై సమగ్ర దర్యాప్తు నిర్వహించాలని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో కన్వీనర్ పెంటేల బాలాజి కోరారు. మంగళవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ ఐదేళ్లలో రాష్ట్రంలో భూమి దోపిడికి గురైందని పైర్కొన్నారు. ప్రాజెక్టుల పేరు చెప్పి, అమాయకులను వైసీపీ నాయకుల బెదిరించి తక్కువ ధరకు వాళ్ల భూములు కబ్జా చేశారని ఆరోపించారు. అదీ చాలక పవన, సౌర ప్రాజెక్టుల కోసం 4 లక్షల ఎకరాల దోపిడీకి సిద్దమయ్యారని మండిపడ్డారు. జీవోలు, భూములు, సంతర్పణ పత్రులు పరిశీలిస్తే వాస్తవాలు వెలుగులోకి వస్తాయన్నారు.

★ పేదల భూములను దోచేసిన వైసీపీ నేతలు

జగన్‌ది పేదల ప్రభుత్వం కాదని, పేదలను దోచేసిన ప్రభుత్వమని, ఈ విషయాన్ని గుర్తించే ప్రజలు సరైన రీతిలో బుద్ధి చెప్పారని బాలాజి తెలిపారు. గత ఐదేళ్లలో పేదల ఇళ్ల మాటున కోట్ల రూపాయల దోపిడీ జరిగిందని వివరించారు. పేదలకు ప్రభుత్వాలు ఇచ్చిన అసైన్డ్ భూములకు హక్కులు కల్పించే ముసుగులో భారీ కుంభకోణం జరిగిందని ఆరోపించారు. అసైన్డ్ భూములపై సంబంధిత రైతులకు పూర్తి హక్కులు దక్కేందుకు గత ప్రభుత్వం జీవో 596 జారీచేసిందని తెలిపారు. దీనిని అడ్డు పెట్టుకుని భూముల కొనుగోలుకు బడాబాబులు ప్రధానంగా వైసీపీ నేతలు, వారి అనుకూల రియల్టర్లు, పలువురు ఉన్నతాధికారులు దోచుకున్నారని, ఈ వ్యవహారంలో రూ.వేలకోట్ల ఒప్పందాలు జరగడంతో పాటు పలుకుబడి ఉపయోగించి రైతులపై ఒత్తిళ్లు తెచ్చారన్నారని వెల్లడించారు. ఎగ్జిక్యూటివ్ కేపిటల్ ముసుగులో విశాఖలో భారీ భూదోపిడీకి తెరలేపారని ఆరోపించారు. దొంగలు, దొంగలు ఊర్లు పంచుకున్నట్లుగా జగన్ రెడ్డి గ్యాంగ్ పేదల భూములను దోచుకొని, పంచుకుంటున్నారని విమర్శించారు. గత ప్రభుత్వ భూభాగోతాలపై విస్తృతంగా విచారణ జరిపించాలని కోరారు

## బెహరా మనోవికాస కేంద్రానికి అండగా నిత్యావసరాల పంపిణీ




శతఘ్ని న్యూస్: శ్రీకాకుళం, జనసేన అధినేత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ చీఫ్ మినిస్టర్ పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు శ్రీమతి డొక్కా సీతమ్మని స్మరించుకుంటూ వారి పేరు మీద ప్రతి నెలకు ఒకసారి శ్రీకాకుళం నియోజకవర్గ వీరమహిళలు బొడ్డి మోహన్ లక్ష్మీ ఆధ్వర్యంలో మంగళవారం బెహరా మనోవికాస కేంద్రంలో అనాధ పిల్లలకు సుమారుగా 100 మందికి అన్నదాన వితరణ కార్యక్రమం మరియు మూడు ఫ్యాన్లు అలానే నెలకి సరిపడా నిత్యవసర సరుకులు అందించారు. అలానే దీనికి ముఖ్య అతిథులుగా శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు పిసిని చంద్రమోహన్, శ్రీకాకుళం నియోజకవర్గ నాయకులు ఉత్తరాంధ్ర ఎలక్షన్ కమిటీ సభ్యులు కొండా ఉదయ శంకర్, శ్రీకాకుళం నియోజవర్గ నాయకులు గురు ప్రసాద్ గౌడ్, బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పేడాడ సూర్యకుమారి, అలానే శ్రీకాకుళం నియోజకవర్గ ముఖ్య నాయకులు కాకర్ల ప్రదీప్, తురువూరు నవీన్, వెంకీ పట్నాయక్, పాండ్రంకి రాజేష్ నాయుడు, మధు, తీరు, నిఖిల్, త్రినాధ, చిట్టి భాస్కర్ మరియు శ్రీకాకుళం నియోజకవర్గం ఐటి కో-ఆర్డినేటర్ విష్ణు ప్రియాంక, వీరమహిళలు స్వాతి సిహెచ్. మోహన లక్ష్మి, ఎం.జగదేశ్వరి, కె.లక్ష్మి, కె. నీలిమ, ఎల్.ఉషారాణి బి.సత్యవతి బి.రత్నం, ఎం.కుమారి, యు.రాజేశ్వరి, బి.అనురాధ ఎం.కృష్ణవేణి, సిహెచ్.భవాని, జనసైనికులు కళ్యాణ్, రాజేష్ కె. ప్రసాదు సిహెచ్.చంద్రశేఖర్ కె. చిన్నికృష్ణ కె.అఖిల్, కె.జీతిన్, డి.సాయి, ఎం.రమణ, కె. లలిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




## కుమారదేవం ఇసుక ర్యాంపు ప్రారంభించిన ఎమ్మెల్యే ముప్పిడి వేంకటేశ్వరరావు





శతఘ్ని న్యూస్: కొవ్వూరు నియోజకవర్గం, కుమారదేవం ఇసుక ర్యాంపులో పేదలకు ఉచిత ఇసుకను ఉన్.డీ.ఏ ఎమ్మెల్యే ముప్పిడి వేంకటేశ్వరరావు రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంబించటం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి-బిజెపి-జనసేన నాయకులు పెద్దలు పాలోనటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు జనసేన ఇంచార్జ్ టివి రామారావు, ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా కార్యదర్శి గాయత్రీ వేంకటేశ్వరరావు, జనసేన నియోజకవర్గం ముఖ్య నాయకులు కొప్పాక విజయ్ కుమార్, జనసేన ఎంపిటిసిలు, గ్రామాధ్యక్షులు, జనసైనికులు, వీరమహిళలు, పెద్దలు అధిక సంఖ్యలో పాల్గోనటం జరిగింది. అలాగే ఇసుక విధానం ఫ్లెక్సీలో ఉప ముఖ్యమంత్రి పవన్కళ్యాణ్ ఫోటో కూడా ఉండాలని కోరగా వేంటనే ఎమ్మెల్యే ఇప్పటి నుంచి జరిగే అన్ని కార్యక్రమాలు యందు జనసేనాని పోటో ఉండే విధంగా చేయాలని ఆర్డీఓకి చెప్పటం జరిగింది.

## రాజమహేంద్రవరంలో బిజెపి రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశం





శతఘ్ని న్యూస్: రాజమహేంద్రవరం మంజీర హోటల్ లో రాష్ట్ర బిజెపి విస్తృతస్థాయి సమావేశం జరిగింది. రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ - పార్లమెంట్ ఎన్నికలు తదుపరి బిజెపి విజయానికి సహకరించిన నాయకులకు, కార్యకర్తలకు అభినందనలతో శుభాకాంక్షలు తెలియజేశారు. సంస్థాగతంగా పార్టీని బలోపేతంచేస్తూ పార్టీని బూతు స్థాయివరకు తీసికొని వెళ్ళాలని, జలజీవన్ పథకం ద్వారా గ్రామాలలో ప్రతి ఇంటికి కోలాయి ఏర్పాటు, ఆవాజ్ యోజన పథకం ద్వారా పేద ప్రజలకు గృహాలు నిర్మించాలని, జాతీయ రహదారులు నిర్మించి అభివృద్ధి చేయాలని తీర్మానం చేశారు. భారత న్యాయ వ్యవస్థలో ప్రవేశపెట్టిన బి.ఎన్.ఎస్, బి.ఎన్.ఎస్.ఎస్, బి.ఎన్.ఏ మూడు క్రొత్త చట్టాలను గూర్చి సుధీర్ఘంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా కేంద్ర మంత్రులు ఎల్.మురుగన్, భూపతి రాజు శ్రీనివాసవర్మ, రాష్ట్ర మంత్రి సత్య కుమార్, బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి దగ్గుబాటి పురంధీశ్వరీ, జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్ సింగ్, జాతీయ కార్యవర్గ సభ్యులు సోము వీర్రాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాశీ విశ్వనాధరాజు, రాష్ట్రనికి చెందిన ఎమ్మెల్యేలు, ఎంపిలు ముఖ్య అతిధులుగా పాల్గొని ప్రసంగిచారు. ఈ సమావేశానికి దాదాపు 2500 మంది ప్రతినిధులు హాజరైనారు. ప్రకాశం జిల్లా నుండి జిల్లా బిజెపి అధ్యక్షులు శివారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి శ్రీమతి బెల్లంకొండ విజయలక్ష్మి, మార్కాపురం నియోజకవర్గం బిజెపి బాధ్యులు పి.వి కృష్ణారావు, కెకె మిట్ల మండల బిజెపి అధ్యక్షులు శ్రీనివాసరావు తదితరులు హాజరవడం జరిగింది.

## స్టూడెంట్స్ కిట్స్ పంపిణీ




శతఘ్ని న్యూస్: చీపురుపల్లి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వ పాఠశాలలో స్టూడెంట్స్ కిట్స్ పంపిణీ కార్యక్రమం చేయడంలో భాగంగా మంగళవారం చీపురుపల్లి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నందు మండల విద్యాధికారి ఆధ్వర్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సహ ఉపాధ్యాయుల సమక్షంలో 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు స్టూడెంట్స్ కిట్స్ ను స్థానిక తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు రౌతు కాము నాయుడు, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ విసినిగిరి శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు గవిడి నాగరాజు గద్దె అనురాగ్ రౌతు నారాయణరావు, హారతి సాహు సబ్బి సోనియా పైల త్రినాథ్ మండల చైతన్య రౌతు షణ్ముఖ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వం విద్యాపరంగా ప్రతి పేదవాడు ఉన్నత ఉన్నత విద్యను అభ్యసించాలనే ఉద్దేశంతో ఫ్రీ ఎడ్యుకేషన్ లో భాగంగా స్టూడెంట్ కిడ్స్ పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా బాలికలు అందరూ ఉన్నతమైన స్థాయిలో అన్ని రంగాల్లో ముందుండాలని పెద్దలందరూ ఆకాంక్షించారు.


SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

బుధవారం, 10 జూలై 2024









## టాటా ప్రాజెక్ట్ లిమిటెడ్ హైవే భద్రత అధికారులతో సమీక్షా సమావేశం

శతఘ్ని న్యూస్: నరసాపురం నియోజకవర్గం ఎమ్మెల్యే కార్యాలయంలో నర్సాపురం నియోజకవర్గ శాసన సభ్యులు బొమ్మిడి నాయకర్ టాటా ప్రాజెక్ట్ లిమిటెడ్ హైవే భద్రత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. నర్సాపురం నియోజకవర్గం మీదుగా వెళ్తున్న ఎన్.హెచ్ 216ను నిర్మించిన టాటా ప్రాజెక్ట్స్ లిమిటెడ్ యొక్క ప్రస్తుత దశ, ప్రణాళికాబద్ధమైన నిర్వహణ, సిసి రోడ్లకు కనెక్టివిటీ మరియు హైవేపై వర్షాల సమయంలో నిలిచిపోతున్న నీటి గురించి ఆయన అడిగారు. ప్రాజెక్ట్ చివరి దశలో భద్రతా చర్యలను పరిగణనలోకి తీసుకోవాలని ఎమ్మెల్యే పట్టుబట్టారు మరియు హైవే అంతటా భద్రతను పెంచడానికి వారి సిఫార్సులను కోరారు. ఈ సమావేశంలో హెచ్ఆర్ & లీగల్ ఎం.కె.రామరాజు, అడ్మిన్ ఇంచార్జ్ కిరణ్, ప్రాజెక్ట్ మేనేజర్ కె.వి.గోపాల్ కిరణ్, హైవే ఇంచార్జ్ పి.శ్రీనివాస్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## డ్వాక్రా అభివృద్ధి విధానం మెరుగుపరచాలని నాయకర్ ని కోరిన డ్వాక్రా మహిళలు

శతఘ్ని న్యూస్: నర్సాపురం ఎమ్మెల్యే కార్యాలయంలో మొగల్తూరు మండలం కాళీపట్నం (క్లస్టర్) డ్వాక్రా మహిళలు నర్సాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ ని కలిసి వారి క్లస్టర్ యొక్క సమస్యలను, డ్వాక్రా అభివృద్ధి విధానం మెరుగుపరచాలని నాయకర్ ని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన-టిడిపి-బిజెపి నాయకులు కార్యకర్తలు, జనసైనికులు, వీరమహిళలు తదితరులు పాల్గొన్నారు.




## డయేరియా బాధితులను పరామర్శించిన తెలుగుదేశం-జనసేన నాయకులు



శతఘ్ని న్యూస్: గురజాల నియోజకవర్గ శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు సూచనల మేరకు పిడుగురాళ్ల పట్టణ తెలుగుదేశం, జనసేన నాయకులు, పిడుగురాళ్ల పట్టణంలోని లెనిన్ నగర్ నందు, డయేరియా మహమ్మారితో ప్రాణాలు కోల్పోయినటువంటి తిరుమలగిరి ఆంజనేయులు అనే వ్యక్తి కుటుంబ సభ్యులను పరామర్శించి, లెనిన్ నగర్ లోని ప్రాథమిక వైద్యశాలను సందర్శించి, డయేరియా బాధిత పేషెంట్ల యొక్క వివరాలు తెలుసుకొని, వారిని పరామర్శించి, వారికి అందుతున్న వైద్య సేవలు గురించి డాక్టర్స్ తో మాట్లాడటం జరిగింది, డయేరియా నిర్మూలనకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి పిడుగురాళ్ల మున్సిపల్ కమిషనర్ తో మాట్లాడి లెనిన్ నగర్లో పూర్తిస్థాయిలో శానిటేషన్ చేసి, ప్రజలకు డయేరియా అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది.

## కక్ష సాధింపు చర్యలు మానుకోవాలి



శతఘ్ని న్యూస్: పార్టీ అధినేత మార్గదర్శకత్వంలో పనిచేసి,పార్టీ బలోపేతానికి కలసికట్టుగా కృషి చేయాలి గాని,మనలో మనం కక్ష సాధింపు చర్యలకు దిగటం సహేతుకం కాదని జనసేన జిల్లా కార్యదర్శి సోమరౌతు అనురాధబ్రహ్మం అన్నారు. మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ గత కొంతకాలం నుండి తనపై పార్టీకి సంబంధించిన వ్యక్తులే కుయుక్తితో,కక్షతో తాను బహిరంగ ప్రదేశాలలో ఏర్పాటుచేసిన పార్టీకి చెందిన ఫ్లెక్సీలను చించి వేయటం, ధ్వంసం చేయటం జరుగుతున్నదన్నారు. పార్టీలో అంతర్గత కలహాలతో ఈ విధంగా సంచరిస్తే పార్టీ కి సమాజంలో గుర్తింపు తగ్గి మనమే ఇబ్బందుల గురి అవుతామని హితవు పలికారు.ప్రతి ఒక్కరూ ఈ విషయాన్ని పునరాలోచించి,కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని, లేనిపక్షంలో పార్టీ అధినేత దృష్టికి సాక్షాధారాలతో తీసుకువెళ్లటం జరుగుతుందని ఆమె తెలిపారు.

## మొక్కుబడి చెల్లించుకున్న ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్



శతఘ్ని న్యూస్: నరసాపురం నియోజకవర్గం మొగల్తూరు రోడ్డులో ఉన్న శ్రీ భక్తాంజనేయ స్వామి వారి ఆలయంలో 108 కొబ్బరికాయల మొక్కుబడి చెల్లించుకున్న నరసాపురం నియోజకవర్గ శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన-టిడిపి-బిజెపి నాయకులు కార్యకర్తలు జనసైనికులు, వీరమహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఐ.పంగిడి గ్రామ సమస్యల పరిష్కార దిశగా అడుగులు



శతఘ్ని న్యూస్: కొవ్వూరు నియోజకవర్గం, ఐ.పంగిడి గ్రామంలో ఉన్న సమస్యలను సర్పంచ్, సెక్రటరీ గుర్తించి వేంటనే మంగళవారం వాటర్ ట్యాంక్ పరిసరాల్లో చెత్తను తొలగించి ఫెన్సింగ్ వేయటం, సెంటర్లో రోడ్డు మరమ్మత్తులు, స్మశాన వాటిక వద్ద చెత్తను తొలగించి ఫెన్సింగ్ వేయటం, అలాగే కాపు సంఘంకు కేటాయించిన సైటుకు కూడా సర్పంచ్ ఫెన్సింగ్ వేస్తాను అని చెప్పటం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కొప్పాక విజయ్ కుమార్, వాసిరెడ్డి వేంకటేష్, పెరుగు శివ, మడిచర్ల నాగరాజు, పూటి జగదీష్, బోల్లా గోవిందు, జిడ్డు పెదకాపు మొదలైన జనసైనికులు అక్కడ ఉండి గమనించటం జరిగింది. అలాగే ది 11-7-2024వ తేదీన గ్రామ హెల్త్ క్లినిక్ నందు జనసేన నాయకులు పెదకాపు ఆధ్వర్యంలో కేశవ హాస్పిటల్ రాజమండ్రి వారిచే మెగా మెడికల్ క్యాంపులో గుండెకు సంబంధించిన సమస్యలపై, వివిధ రకాల వైద్యం, ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించబడునని తెలిపారు.

## ఎంపి ఈటల రాజేంద్రకి శుభాకాంక్షలు తెలిపిన్ బిజేపి-జనసేన నాయకులు

శతఘ్ని న్యూస్: మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులుగా భారీ మెజారిటీతో గెలుపొందిన ఎంపి ఈటల రాజేంద్రకి ఉప్పల్ నియోజకవర్గం, మల్లాపూర్ వి.ఎన్.ఆర్ గార్డెన్స్ లో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా మాజీ ఎమ్మెల్యే ఎన్విఎస్ఎస్ ప్రభాకర్ గారు, మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, బీజేపీ నాయకులు డిఎల్ ప్రసాద్, మహేష్, రామ్ ప్రదీప్, ఎల్ కె నాయుడు, జనసేన పార్టీ నాయకులు కొల్లు నరేష్ నాయుడు, కొమ్మినేడి శేషు, అమర్, నాచారం డివిజన్ నుండి సోమ శ్రీనివాస్ నాయుడు, వెంకట శ్రీనివాస్ పెట్టేటి ఈటల రాజేంద్రని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలపడం జరిగినది.



SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

బుధవారం, 10 జూలై 2024



## అన్న క్యాంటీన్ నిర్వహణలో అందరూ సహకరించాలి: ఎమ్మెల్యే బొలిశెట్టి


శతఘ్ని న్యూస్: తాడేపల్లిగూడెం, అన్న క్యాంటీన్ నిర్వహణలో తనకు అవకాశం ఇవ్వాలని తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ నిర్వాహకులకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం తాడేపల్లిగూడెం తాలూకా ఆఫీస్ సెంటర్లో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ కు ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. వచ్చే మంగళవారం తాను అన్న క్యాంటీన్ ఏర్పాటు చేస్తానని ప్రకటించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసేంతవరకు అన్న క్యాంటీన్ నిర్వహణలో అందరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేత వలవల బాబ్జీ, బిజెపి నేత ఈతకోట తాతాజీ మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికులకు శుభాకాంక్షలు




శతఘ్ని న్యూస్: గుంటూరు, ఎన్నికల ప్రచారంలో భాగంగా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఉచితంగా ఇసుకను పంపిణీ చేస్తామని భవన నిర్మాణ కార్మికులకు ఇచ్చిన హామీని వారికి నెరవేర్చినందుకు భవన నిర్మాణ కార్మికుల చేత మంగళవారం ఉదయం గుంటూరు పట్నం బజార్ కార్మికుల సెంటర్ నందు గుంటూరు తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే మహమ్మద్ నజీర్ చే కేక్ కటింగ్ చేసి భవన నిర్మాణ కార్మికులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నజీర్ అహ్మద్ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా ఇసుక వల్ల నష్టపోయారని, నేటి నుండి ఇసుక ఉచితంగా పంపిణీ ద్వారా భవన కార్మికులు మరియు అనుబంధ వృత్తుల వారికి ప్రతిరోజు పని చేసుకునే అవకాశం కలుగుతుందని, ఇలాంటి అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ భవన కార్మికుల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి గుంటూరు జిల్లా అధ్యక్షులు నరేంద్ర వర్మ, డిప్యూటీ మేయర్ షేక్ సజీల, ఎక్స్ డిప్యూటీ మేయర్ షేక్ గౌస్, జనసేన నగర కార్యదర్శి గడదాసు అరుణ, 12వ డివిజన్ కార్పొరేటర్ షేక్ షిష్టి, 12వ డివిజన్ అధ్యక్షుడు కొణిదె దుర్గాప్రసాద్, టిడిపి 12 డివిజన్ అధ్యక్షుడు షేక్ అబ్దుల్ సలీం, క్లస్టర్ హాఫీస్ మరియు భవన కార్మికులు ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## వారాహి అమ్మవారి చల్లని చూపు ప్రజలపై ఉంటుంది: ఎమ్మెల్యే బొలిశెట్టి



శతఘ్ని న్యూస్: తాడేపల్లిగూడెం, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వారాహి దీక్ష పూర్తి చేసుకుని ప్రజల సమస్యలకు పరిష్కారం వెతికే దిశగా పనిచేస్తున్నారని, అమ్మవారి చల్లని చూపు ప్రజలపై తప్పకుండా ఉంటుందని తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. తాడేపల్లిగూడెంలోని వానపల్లి గూడెంలో వారాహి అమ్మవారి ఆలయం వద్ద మంగళవారం ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి కృపాకటాక్షాలు నియోజకవర్గ ప్రజలపై కూడా ఉండాలని ఆకాంక్షించారు.

## 12వ వార్డులో పర్యటించిన ఎమ్మెల్యే మహమ్మద్ నజీర్

శతఘ్ని న్యూస్: గుంటూరు తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు మహమ్మద్ నజీర్ మంగళవారం 12వ వార్డులోని పొన్నూరు రోడ్డు నందు లాల్ తలాబ్ మసీదు ఎదురు సాబీర సందు, ఏక్ మినార్ మసీదు చిన్న బజారు, గంజి బజార్, చౌత్ర, పూలమార్కెట్ సెంటర్, ఏలూరు బజార్ నందు పర్యటించి ప్రత్యక్షంగా ప్రజల సమస్యలు తెలుసుకొన్ని వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి ప్రతి సమస్య పరిష్కారం కావాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పర్యటనలో భాగంగా స్థానికుల నుండి ఎన్నికైన 30 రోజుల్లో సమస్యలను పరిష్కరిస్తున్న ఎమ్మెల్యే నజీర్ కి మరియు ఎన్డీఏ కూటమి నాయకులకు అభినందనలు తెలియజేశారు. కావున ఈ కార్యక్రమంలో బిజెపి గుంటూరు జిల్లా వనమా నరేంద్ర కుమార్, డిప్యూటీ మేయర్ షేక్ సజీల, జనసేన పార్టీ నగర కార్యదర్శి గడదాసు అరుణ, రాధిక, 12 వ వార్డు కార్పొరేటర్ చీష్టి, 12వ డివిజన్ జనసేన పార్టీ అధ్యక్షుడు కొణిదె దుర్గాప్రసాద్, 12వ డివిజన్ టిడిపి అధ్యక్షుడు షేక్ అబ్దుల్ సలీం, 7వ డివిజన్ ప్రెసిడెంట్ షేక్ రజాక్, క్లస్టర్ హాఫీస్, సీనియర్ నాయకులు అన్వర్, లలిత, బద్రి, అక్బర్, సలాం, అల్తాఫ్, బాషా, అస్లాం, వీఎంఆర్ నాగేశ్వరావు, ఫరీద్, రాజేష్, నజీర్, ఎన్డీఏ కూటమి నాయకులు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.





## దిలీప్ పాణిగ్రాహి ఆధ్వర్యంలో సిరిపురం పి.హెచ్.సి ని సందర్శించిన మందస జనసేన బృందం



శతఘ్ని న్యూస్: పలాస నియోజకవర్గం, మందస మండలం, సిరిపురం పంచాయతీ లోనున్న ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని జనసేన జిల్లా సంయుక్త కార్యదర్శి దిలీప్ పాణిగ్రాహి మరియు మందస జనసైనికులు బృందం మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా చర్చించబడిన వివిధ అంశాలలో ముఖ్యంగా ప్రస్తుత వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులకు ముందు జాగ్రత్త చర్యలు మరియు ఇతర అత్యవసర ఔషధాల లభ్యత గురించి చర్చించారు. ఈ బృందం పాము కాటు మందు లభ్యత గురించి కూడా చర్చించింది. సీజనల్ సంభవించే వ్యాధులను అరికట్టడానికి అన్ని ముందస్తు చర్యలు తీసుకున్నందుకు ఆసుపత్రి యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపింది. అలాగే ప్రజలకు గుర్తించబడని వైద్య అభ్యాసకులపై ఆధారపడకుండా ప్రతి అవసరానికి ఈ ఆసుపత్రిని సందర్శించాలని ఆకాంక్షించారు. ఆసుపత్రిని సందర్శించే ప్రక్రియలో అక్కడికి చికిత్స నిమిత్తం విచ్చేసిన రోగులు మరియు సాధారణ ప్రజలతో మాట్లాడిన సందర్భంలో ఆసుపత్రికి రహదారిని నిర్మించాలని పలువురు అభ్యర్థించారు. సిరిపురం ప్రధాన రహదారి నుంచి ఆసుపత్రికి రోడ్డు మార్గం లేకపోవడంతో ఆసుపత్రికి వస్తున్న రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది అని బాలింతలు కాన్పు ప్రసవాల కోసం వస్తున్నవారికి మరింత ప్రమాదకరంగా ఉంటుందని గత ప్రభుత్వంలో దీన్ని పూర్తిగా విస్మరించారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో ఈ రోడ్డు మార్గం వేసే విధంగా చర్యలు తీసుకోవాలి అని విచ్చేసిన బృందానికి ప్రజలు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి దిలీప్ పాణిగ్రాహి, మందస ఎంపీటీసీ-3 సెగ్మెంట్ పోటీదారు గుసిరి కిరణ్ యాదవ్, పొత్తంగి రమణ, బమ్మిడి మహేష్ తదితరులు పాల్గొన్నారు.


## దేశంశెట్టి వెంకట లక్ష్మీనారాయణకి శుభాకాంక్షలు తెలియజేసిన జనసేన నాయకులు




శతఘ్ని న్యూస్: అమలాపురం, కోనసీమ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన దేశంశెట్టి వెంకట లక్ష్మీనారాయణకి శుభాకాంక్షలు తెలియజేసిన జనసేన పార్టీ అమలాపురం రూరల్ మండల అధ్యక్షుడు లింగోలు పండు, ఉప్పలగుప్తం మండలం కాపు అధ్యక్షుడు మద్దింశెట్టి సురేష్, జనసేన డాక్టర్ సెల్ కార్యదర్శి నాగమనస, సరస్వతి, వాకపల్లి వెంకటేశ్వరరావు నల్లా వెంకటేశ్వరరావు, అరిగెల నరేష్, నల్లా వెంకటనారాయణ, గొల్లవిల్లి గ్రామకమిటీ ఉపఅధ్యక్షులు నాగిరెడ్డి వీర్రాజు, సలాది శ్రీనివాస్, మద్దిరెడ్డి అయ్యప్ప, జనసైనికులు, జనసేన నాయకులు పాల్గొన్నారు.

# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

బుధవారం, 10 జూలై 2024


## వికాస ఆధ్వర్యంలో జాబ్ మేళా



శతఘ్ని న్యూస్: కోనసీమ జిల్లా, తమ కాళ్లపై తాము నిలబడేందుకు వికాస సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాబ్ మేళాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ నుపూర్ అజయ్ నిరుద్యోగ యువతకు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లో వికాస ఆధ్వర్యంలో పలు కంపెనీలు ప్రతినిధులతో జాబ్ మేళాను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి ప్రస్తుత మార్కెట్ అవసరాలకు తగ్గట్టుగా నైపుణ్యాలు దిశగా యువతను మార్చవలసిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు నిరుద్యోగ యువతి యువకుల జీవితాల్లో వెలుగు నింపుతూ ఆశాదీపంగా వికాస సంస్థ నిలుస్తోందన్నారు. ప్రతి ఒక్క నిరుద్యోగికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పనలో వికాస సంస్థ కీలక భూమిక పోషిస్తోందన్నారు. కష్టపడే మనస్తత్వం ఉన్నప్పుడే నిరుద్యోగ యువత ఆశించిన స్థాయికి చేరుకోగలరన్నారు ప్రతి ఒక్కరు ముందుగా ఒక ఫ్లాట్ ఫాం ఏర్పరచుకొని కష్టపడే తత్వంతో అంచెలంచెలుగా ఎదగాలని ఆమె సూచించారు. ప్రైవేట్ రంగంలో ఉద్యోగ అవకాశాలు చాలా ఎక్కువగా ఉన్నాయని వాటిని నిరుద్యోగ యువత అందిపుచ్చుకొని కష్టప డుతూ జీవి తంలో రాణించాలన్నారు. పదో తరగతి ఆపై ఉన్నత విద్యాభ్యాసం చేసి మధ్యలో చదువులు మానివేసిన నిరుద్యోగ యువతకు కమ్యూనికేషన్ స్కిల్స్ పై, ఉచిత శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి ఆయా కంపెనీలకు అవసరమైన ఉద్యోగాలకు ఎంపిక చేయాలని సూచించారు. వికాస సంస్థ నిరుద్యోగ యువత ఉద్యోగాల్లో నిలదొక్కు కోవడానికి ఎంతగానో శ్రమిస్తోఒదని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని నిరుద్యోగ యువత తమ కాళ్ళపై తాము నిలబడి జీవన ప్రమాణాలు మెరుగు పరుచు కోవాలని పిలుపు నిచ్చారు. అర్హత కలిగిన కంపెనీల్లో ఉద్యోగాలలో నిలదొక్కుకునేందుకు వికాస సంస్థ కృషి చేస్తోందని ఆమె స్పష్టం చేశారు. ఉద్యోగ అవకాశాలు కల్పించడమే కాకుండా వారి యోగక్షేమాలపై దృష్టి పెట్టిందన్నారు నైపుణ్య ఆధారిత విద్యే ప్రధానమని వృత్తి నైపుణ్యం ఉపాధికి మార్గమని తెలిపారు. ప్రైవేట్ సెక్టార్లో కష్టపడి పనిచేస్తే మంచి గుర్తింపుతో రాణించవచ్చునని, నేటి పోటీ ప్రపంచంలో నిరుద్యోగ యువత రాణించేలా ప్రతిభ సామర్థ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. ఉద్యోగాలు పొందేందుకు అవసరమైన సాంకేతికతను ముందుగానే అలవర్చుకుంటే మంచి ఉద్యోగ అవకాశాలు పొందవచ్చునని యువతకు సూచించారు. చదువుకోవాలనే ఆశక్తి ఉన్న, తండ్రి సంపాదన సరిపోక, ఆర్థిక పరిస్థి తులు అనుకూలించక మధ్యలో చదువులు మానేసిన నిరుద్యోగ యువత ప్రగతి కోసం నైపుణ్యాభివృద్ధి సంస్థ ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా పాటు పడుతోందన్నారు. ఒకవైపు ఉద్యోగాలు అవసరం, మరోవైపు తగిన అభ్యర్థులు దొరక్క కార్పొరేట్ సంస్థలు సతమత మవుతున్నాయని, ఈ రెంటినీ బేరీజు వేసి, నేటి ఆధునిక కార్పొరేట్ అవసరాలకు తగిన విధంగా నిరుద్యోగ యువతకు శిక్షణ ఇచ్చి ఉద్యోగావకాశాలు కల్పించడం జరుగుతుందనన్నారు. తద్వారా ఈ శిక్షణలు ఉద్యోగ, స్వయంఉపాధి అవకాశాలకు ఆలంబనగా మారతాయన్నారు. డిఆర్ఓ ఎం.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కష్టపడి ఒక ప్లాట్ పారాన్ని మొదటగా వచ్చిన ఉద్యోగం ద్వారా ఏర్పర్చుకొని కష్టపడే మనస్తత్వంతో పనిచేసి జీవితంలో రాణించాలన్నారు. ఏ ఉద్యోగానికైనా భావ వ్యక్తీకరణ, కంప్యూటర్ పరిజ్ఞానం, భాషా పరిజ్ఞానం కమ్యూనికేషన్ స్కిల్స్ చాలా అవసరమని వివిధ ప్రైవేటు సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు ఉన్నప్పటికీ తగిన నైపుణ్యలు, భాషా పరిజ్ఞానం భావవ్యక్తీకరణ, కనీస కంప్యూటర్ పరిజ్ఞానం లేకపోతే ఏ సంస్థ కూడా ఉద్యోగం లోనికి తీసుకోదన్నారు. కావున నిరుద్యోగ యువత నైపుణ్యాలకు పదును పెట్టి ఉద్యోగావకాశాలు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వికాస జిల్లా మేనేజర్ జి రమేష్ కంపెనీల మానవ వనరుల ప్రతినిధులు పాల్గొన్నారు.

## నక్కా రామేశ్వరంలో జిల్లా కలెక్టర్ పర్యటన



శతఘ్ని న్యూస్: కోనసీమ జిల్లా, అల్లవరం, నక్కా రామేశ్వరం బీచ్ సముద్ర ముఖద్వారం వద్ద ఇసుక మేట వేయడంతో ముంపు నీరు సముద్రంలోనికి వెళ్లక ప్రతి ఏడాది ఖరీఫ్ లో వరి పంటకు కోత దశలో నష్టం వాటిల్లుతోందని ఈ యొక్క సమస్యను శాశ్వత ప్రాతిపదికన పరిష్కరించే దిశగా యోచన చేస్తామని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన కొమరగిరిపట్నం నుంచి బీచ్ మార్గం ద్వారా ట్రాక్టర్ పై పయనించి అధికారులతో నక్కా రామేశ్వరం మొగ ప్రాంతం చేరుకొని బీచ్ పరిసరాలను ముంపు ప్రాంతాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక రైతాంగం జిల్లా కలెక్టర్ వారికి ఈ ప్రాంత ముంపు బెడదను నివారించి తమ పంటలను ముంపు నుండి కాపాడుకునేందుకు వీలుగా పరిష్కారమార్గం చూపాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ప్రాంత భౌగోళిక పరిస్థితులపై డ్రైనేజీ మరియు జలవనరుల శాఖ ఇంజనీర్ల ద్వారా సమగ్రంగా అధ్యయనం చేసి ఈ ప్రాంత ముంపు బెడదకు శాశ్వత పరిష్కారమార్గం చూపడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సునీల్ కుమార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కృష్ణమోహన్, మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు ఇళ్ల శేషగిరిరావు డ్రైనేజీ డి.ఈ ఎంవి కిషోర్ స్థానిక ప్రజాప్రతినిధులు సత్తిరాజు రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## క్షతగాత్రులకు జనసేన పరామర్శ



శతఘ్ని న్యూస్: జగ్గయ్యపేటలో ప్రమాదవశాత్తు అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీలో బాయిలర్ అకస్మాత్తుగా పేలడంతో అందులో పని చేస్తున్న గోపి నాయక్, బాలాజీ, శివ నారాయణ, అరవింద్ యాదవ్, గురు కుమార్ సింగ్,రవికుమార్, శుభం శౌలి,బాణావత్ సైదా అనే కార్మికులు తీవ్రంగా గాయపడడం జరిగింది. విషయం తెలుసుకున్న జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి, విజయవాడ తూర్పు నియోజకవర్గం, విజయవాడ పార్లమెంట్ సమన్వయకర్త శ్రీ అమ్మిశెట్టి వాసు గొల్లపూడిలోని ఆంధ్ర హాస్పిటల్స్ ఐసీయూలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించి జనసేన పార్టీ తరపున వారిని అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా ఇవ్వడం జరిగింది. జనసేన పార్టీ పీఏసీ సంయుక్త కార్యదర్శి శ్రీమతి పోతిరెడ్డి అనిత, కృష్ణా పెన్నా కోఆర్డినేటర్ శ్రీమతి మల్లెపు విజయలక్ష్మి బాధితులను పరామర్శించారు. పశ్చిమ నియోజకవర్గ డివిజన్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డుల పరిశీలించిన గునుకుల కిషోర్





శతఘ్ని న్యూస్: నెల్లూరు, జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ తెలిపినట్లుగా వ్యర్థాల నుంచి సంపదను సృష్టించడం ఎలా అనే మార్గాలను అన్వేషిస్తూ నెల్లూరులోని అల్లీపురం వద్ద గల డంపింగ్ యార్డ్ ను మరియు దొంతాలిలో అటవీ ప్రాంతంలో ఉన్న 20 ఎకరాల డంపింగ్ యార్డును పరిశీలించిన జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్. చెత్తను సేకరిస్తూ , సవాళ్లతో కూడిన పరిస్థితుల్లో, దుర్భరమైన జీవితాన్ని గడుపుతున్న వ్యక్తులు తమ భద్రతకు సరైన మాస్కులు, చేతులకు – కాళ్లకు గ్లౌజులు వేసుకుని ఆరోగ్యానికి హాని కలగకుండా జాగ్రత్తలు తీసుకుని పనిచేసుకుంటూ డిగ్నిటీ ఆఫ్ లేబర్ గా జీవించేందుకు, అదే విధంగా నిరుద్యోగ యువత చెత్తను రీసైక్లింగ్ చేసి ఎరువులుగా మార్చేందుకు, ఘన వ్యర్థాలను శుద్ధి చేసి మళ్ళీ వినియోగించే ప్రక్రియ, శుద్ధి ప్లాంట్ల నిర్మాణంపై దృష్టిపెట్టాలని, "చెత్త నుంచి సంపద" సృష్టించాలని అన్నారు. ఇందుకోసం ఒక ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తే చుట్టుపక్కల ప్రజలకు కాలుష్యాన్ని తగ్గించడమే కాకుండా డంప్‌యార్డు నిర్వహణ కూడా సులభతరం అవుతుందని ఆయన పేర్కొన్నారు.అదే విధంగా సిపిసిబి నిబంధనలను పాటిస్తూ సహజ వాతావరణంలోకి లేదా భూముల్లో పేరుకుపోయిన సేకరించని ప్లాస్టిక్ వ్యర్థాలను రీసైకిల్ చేయడానికి ఒక ప్లాంట్‌ను కూడా ఏర్పాటు చేయాలి. ఈ ప్లాంట్ల విషయమై మున్సిపల్ కార్పొరేషన్ శాఖామాత్యులు పొంగూరు నారాయణతో, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డితో చర్చించేందుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించిన గునుకుల కిషోర్. గతంలో టీడీపీ ప్రభుత్వం స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో చాలా చోట్ల ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రాలను నిర్మించారు. గ్రామాల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించడం, ఆ చెత్త ద్వారా సంపద సృష్టించే లక్ష్యంతో నిర్మించి పంచాయతీలకు అప్పగించారు. తడి, పొడి చెత్త నిర్వహణ, సేంద్రియ ఎరువులు తయారు చేసి రైతులకు అందుబాటు ధరలో అందించాలనేది వీటి ముఖ్య ఉద్దేశం.అయితే వీటిని వైసీపీ ప్రభుత్వం పట్టించుకోలేదు, దాని వల్ల అవి నిరుపయోగంగా మారాయి. ఇలా చాలా చోట్ల అవి ఖాళీగా ఉండటంతో అసాంఘీక కార్యకలాపాలకు అడ్డాగా మారాయి, వీటిని మళ్ళీ పునరుద్ధరించి వినియోగంలోకి తీసుకురావాలని ఆయన కోరారు. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి 2019-20 వార్షిక నివేదిక ప్రకారం భారత్‌లో రోజుకు సుమారు 1.5 లక్షల టన్నుల మున్సిపల్ ఘనవ్యర్థాలు ఉత్పత్తి అవుతున్నాయి. వాటిలో 47శాతమే శుద్ధికి నోచుకుంటున్నాయి. 27శాతాన్ని భూమిలో కప్పెడుతున్నారు. మిగతా 26శాతం దారి తప్పుతోందని పరిశీలనలు చెబుతున్నాయి. స్వచ్ఛ భారత్ మిషన్ 2.0లో భాగంగా వచ్చే ఏడాది మార్చి చివరి నాటికి అన్ని నగరాల్లోని డంపింగ్ యార్డుల్లో పోగుపడిన చెత్త దిబ్బలను శుద్ధి చేయాలని సంకల్పించిన మన ప్రధాని నరేంద్ర మోడీ ఆశయ సాధనలో మన ప్రభుత్వం కూడా పాలుపంచుకుని భూగర్భ జలాలు, ఉపరితల నీటి వనరులు కలుషితం కాకుండా పర్యావరణాన్ని కాపాడాలని కోరుకుంటున్నానని అన్నారు.

SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

బుధవారం, 10 జూలై 2024




## నియోజకవర్గానికి కొత్తగా జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు: ఎమ్మెల్యే బత్తుల



శతఘ్ని న్యూస్: రాజానగరం, సామాన్య మధ్యతరగతి వర్గాల ప్రజలకు ప్రభుత్వ విద్యను అందిస్తున్న ప్రభుత్వ విద్యా సంస్థలలో ఏ విధమైన సమస్యలు లేకుండా చూడాలని రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ఆదేశించారు. మంగళవారం తన కార్యాలయంలో ఇంటర్మీడియట్ ఆర్జేడీ శారదాదేవి, డిబిఇఓ సుబ్రహ్మణ్యం, ఆర్ ఐ ఇంచార్జ్ నరసింహం, డిఇఓ వాసుదేవర, ఇతర అధికారులతో ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ సమీక్ష నిర్వహించారు. నియోజకవర్గంలో జూనియర్ ఇంటర్మీడియట్ కళాశాల మరియు డిగ్రీ కళాశాల ఏర్పాటు ప్రతిపాదన వివరాలను అధికారులు ఎమ్మెల్యే బత్తులకు వివరించారు. విద్యార్థుల రోల్ పెంచాలని ఆయన సూచించారు. కొత్తగా కోరుకొండలో డీగ్రీ కళాశాలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అలాగే రాజానగరం, దివాన్ చెరువు, గాదరాడలలో జూనియర్ కళాశాలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆయన తెలిపారు. విద్యార్థుల రోల్ పెంచడానికి హైస్కూల్ ప్లస్ లను కో–ఎడ్యుకేషన్ గా మార్చాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ విషయం ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్తానని ఆయన తెలిపారు.

## ఉచిత ఇసుక పథకంతో లక్షలాది కుటుంబాల్లో వెలుగులు



శతఘ్ని న్యూస్: గుంటూరు, గత వైసీపీ ప్రభుత్వం సహజ వనరులను, పంచభూతాలనూ అడ్డగోలుగా దోచుకోవటంతో ఐదేళ్లుగా ప్రజల జీవన విధానం అస్తవ్యస్తంగా మారిందని జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానంగా ఇసుకను ప్రమాదకర స్థాయిలో అక్రమంగా సరఫరా చేయటంతో కార్మికుల కుటుంబాలు నరకం అనుభవించారన్నారు. కార్మికుల కష్టాల్ని వారి కుటుంబాల దుస్థితిని కళ్లారా చూసి చలించిన చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ల కూటమి ప్రభుత్వం రాగానే ఉచిత ఇసుక ఇస్తామని ఎన్నికల్లో వాగ్దానం చేసారన్నారు. ఇచ్చిన వాగ్దానం ప్రకారం మంగళవారం నుంచి ఉచిత ఇసుక పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించటంతో లక్షలాది కుటుంబాల్లో వెలుగులు నెలకొన్నాయన్నారు. ఈ నేపథ్యంలో శ్రీనివాసరావుతోటలోని అచ్చయ్యడాబా సెంటర్లో ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల చిత్రపటాలకు కూటమి నేతలు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ ఉచిత ఇసుకతో రాష్ట్రంలో నిర్మాణరంగం ఊపందుకుంటుందన్నారు. దీంతో ప్రభుత్వానికి ఆదాయం కూడా లభిస్తుందన్నారు. నిర్మాణ రంగంపై ఆధారపడ్డ సుమారు 28 రంగాల కార్మికులకు సైతం ఉపాధి లభిస్తుందని ఆనందాన్ని వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చటంతో నెలరోజుల ప్రభుత్వ పాలనపై ప్రజల్లో ఆనందం వ్యక్తమౌతుందని ఆళ్ళ హరి హర్షం వ్యక్తం చేశారు. బీజేపీ నాయకురాలు జూపూడి భవాని మాట్లాడుతూ కూటమి ప్రభుత్వానికి ప్రధాని మోదీ నేతృత్వంలో కేంద్రం నుంచి పూర్తి మద్దతు లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు నాజర్ వలి, సయ్యద్ షర్ఫుద్దీన్, గద్దం రోశయ్య, శ్రావణ కుమారి, పూసల శ్రీను, చింతకాయల సాయి, ఫణి, ఇల్లా చిరంజీవి, రాసంశెట్టి బుజ్జి, కోలా మల్లి, బాబు, బియ్యం శ్రీను, బాలాజీ స్టూడియో, గురు, తేజ, రామకృష్ణ, బాజి, కొలసాని బాలకృష్ణ, నాగేశ్వరరావు రజక తదితరులు పాల్గొన్నారు.




నిత్యావసరాల ధరలు (కిలోకు రూ.ల్లో)

| నిత్యావసరం | బహిరంగ మార్కెట్ ధర | రైతుబజార్లలో అమ్మే ధర |
|---|---|---|
| కందిపప్పు | 181.00 | 160.00 |
| బియ్యం(స్టీమ్) | 55.85 | 49.00 |
| బియ్యం | 52.40 | 48.00 |

## అడిషనల్ అడ్వకేట్ జనరల్ గా నియమితులైన ఇవన సాంబశివ ప్రతాప్



శతఘ్ని న్యూస్: పశ్చిమ గోదావరి జిల్లా, పాలకొల్లు మండలం, తిల్లపూడి గ్రామానికి చెందిన సాంబశివ ప్రతాప్ ఉమ్మడి హైకోర్టులోనూ, విభజిత ఆంధ్రప్రదేశ్ హైకోర్టులోనూ సీనియర్ న్యాయవాదిగా సేవలు అందిస్తున్నారు. బీఎస్సీ బీఎల్, డి.పి.ఎం పూర్తి చేశారు. ఉన్నత న్యాయస్థానంలో 40 సంవత్సరాలుగా ప్రాక్టీస్ చేసిన అనుభవం ఉంది. 1996 – 2002 మధ్య మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ గా ఆంధ్రా రీజన్ మున్సిపాలిటీలకు సేవలు అందించారు. 2016–2019 ఉమ్మడి హైకోర్టులో ప్రభుత్వ న్యాయవాది(జి.పి) గా పని చేశారు. పలు ప్రముఖ బ్యాంకులు, ఇన్సూరెన్స్ కంపెనీలు, ప్రభుత్వ రంగ సంస్థలకు స్టాండింగ్ కౌన్సిల్ గా విధులు నిర్వర్తించారు. జనసేన పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీకి న్యాయపరమైన సేవలు అందిస్తున్నారు. 2019 సార్వత్రిక ఎన్నికల తర్వాత నుంచి పార్టీ లీగల్ సెల్ ఛైర్మన్ గా ఉన్నారు.